


శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు : 12

## మంచిర్యాల నగరపాలక సంస్థలో రెండవ రోజు స్వచ్ఛత హి సేవ -2025 కార్యక్రమం

మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



మంచిర్యాల నగరపాలక సంస్థలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము దేశవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించిన స్వచ్ఛత హి సేవ –2025 కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో రెండవ రోజు గురువారం మెప్మా, ఎస్ హెచ్ జి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో రాంనగర్ లోని మున్సిపల్ పార్కును మాస్ క్లీన్ డ్రైవ్ ఏర్పాటు చేసి పార్కును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కే సంపత్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గోదావరి ఘాట్లు, పబ్లిక్ ప్లేస్ లో, మార్కెట్ ఏరియా, బస్సు స్టాండ్ ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా ,ప్రధాన కూడళ్ళలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయడంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహర్, మేనేజర్ ఎస్ కరుణాకర్, ఆర్ఓ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, హెల్త్ అసిస్టెంట్ ఎండి ఇర్ఫాన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు జి ప్రశాంత్, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా, ఎస్ హెచ్ జి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గత 15 సంవత్సరాలుగా ట్రస్మా ప్రైవేటు ఉపాధ్యాయులకు విద్యా పురోగతి కోసం శిక్షణ తరగతులు

### దామెర్ల సిద్దయ్య, ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

### ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు గురు బ్రహ్మ అవార్డ్ ప్రధానం






మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



గత 15 సంవత్సరాలుగా ట్రస్మా ప్రైవేటు ఉపాధ్యాయులకు విద్యా పురోగతి కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం తమ పాధ్యాయులను సన్మానించుకుంటున్నామని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య తెలిపారు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ ఆదికారులకు నిర్వహించిన గురు బ్రహ్మ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ భాస్కర్ , గౌరవ అతిథులుగా మంచిర్యాల జిల్లా డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ , ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి , ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కోట ఇనిస్టిట్యూట్ డి. అంజి రెడ్డి లు పాల్గొన్నారు. మంచిర్యాల ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ, సంఘంలో సుమారు 150 పాఠశాలల సభ్యత్వం ఉండగా 120 పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గురు బ్రహ్మ అవార్డు తో సన్మానించడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులను కూడా సన్మానించడం జరిగిందనీ తెలిపారు.. మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ పోలీస్ ఏ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లాలోని అన్ని బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన న్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు రాష్ట్రంలో దేశంలో విద్యావంతులను తయారుచేసిన గొప్ప పాత్ర ఉపాధ్యాయులదని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని, ఇలాంటి గొప్ప వృత్తిలో ఉన్న ఉపాధ్యాయ లోకానికి తన వంతుగా సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు . ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ, ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ట్రస్మా చేస్తున్న కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఉదారి చంద్ర మోహన్ గౌడ్, ట్రస్మా రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు, సురభి శరత్ కుమార్, యార్లగడ్డ బాలాజీ, రాం వేణు, అఖిలేందర్ సింగ్, బద్ధం పురుషోత్తం రెడ్డి, డేనియల్ రాజ్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు గోనె భాగ్యలక్ష్మి గారు, ట్రస్మా పట్టణ అధ్యక్షుడు కొమ్ము దుర్గాప్రసాద్, వివిధ మండలాల అధ్యక్షులు, సుమారు 700 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, లాభాల వాటా కోసం జీఎం కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య




మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, లాభాల వాటా కోసం నేడు(శుక్రవారం) జీఎం కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, వెజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు . సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని అర కే %-% 7 గని, ఎస్ ఆర్ పి –3 గనులలో గేట్ మీటింగ్ సమావేశాన్ని ఏర్పాటుచేశారు . ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, వెజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి కార్మికులకు ఇచ్చే లాభాల వాటాను దసరా పండుగ సమీపిస్తున్న, బోర్డు సమావేశం జరిగి నెల రోజుల కాలం దాటిన నేటి వరకు యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించకుండా తాత్సర్యం చేయడంలో ఆంతర్యం ఏముందని అదేవిధంగా గుర్తింపు సంఘంతో గత స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లపై ఆరు నెలలు గడుస్తున్నా నేటి వరకు సర్క్యులర్లు జారీ చేయకపోవడం అంటే యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నట్లేనని అన్నారు. యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి లాభాల్లో 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి వ్యాప్తంగా నేడు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిఎం కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కాబట్టి సింగరేణి కార్మికులంతా కార్మిక సంఘాల భేదం లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని యాజమాన్యం వ్యవహరిస్తున్న కుట్రపూరితమైన ఆలోచనలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి సంపత్, ఫిట్ కార్యదర్శిలు మురళి చౌదరి, మారపల్లి సారయ్య, నాయకులు జాడి రాజ్ కుమార్, తౌటం మల్లేష్, పవన్, ఆదేపు సురేష్, మోహన్, శ్రీనివాస్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు పెన్షనర్లకు సెప్టెంబర్ పెన్షన్‌ను ముందస్తుగా చెల్లించాలి

### ఏ.వేణుమాధవ్,ఉప ప్రధాన కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



దసరా పండుగ సంధర్భంగా కుటుంభ సభ్యలతో కలసి సంతోశంగా గడపడానికి బొగ్గు పెన్షనర్లకు సెప్టెంబర్ పెన్షన్ ను ముందస్తుగా చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ గురువారం కోరారు . దేశంలో దేవి నవరాత్రుల పండుగ,తెలంగాణలో బతుకమ్మ పండుగలను ఘనంగా జరుపుకోవడం ఒక సంప్రదాయమని, ఈ పండుగ సెలవులు 28 సెప్టెంబర్ 2025 నుంచి 2 అక్టోబర్ 2025 వరకు ఉన్నాయని, ఇందులో దుర్గా పూజ బ్యాంకులు 4వ శనివారం,ఆదివారం,గాంధీ జయంతి రోజులలో వరసగా ఎనిమిది రోజుల బ్యాంకులకు సెలవులుగా నిర్ణయించారని, 3 అక్టోబర్,4 అక్టోబర్ తేదీలలో మాత్రమే బ్యాంకులు తెరచి ఉంటాయని తెలిపారు . ఈ సెలవుల దృష్ట్యా పెన్షనర్లు పండుగ రోజులలో వారి అవసరాలు తీర్చుకోవడానికి, పండుగ సంబరాలు జరుపుకుంటారని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారుల సౌలభ్యం ప్రకారం సెలవులకన్నా ముందే బ్యాంకులలో పెన్షన్ జమ చేయడం వలన ఐదు లక్షల బొగ్గు పెన్షన్ దారులకు కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు .

## దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది

### జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచార కులాల డిమాండ్లను పరిష్కరించాలని కళ్ళకు గంతలతో నిరసన

మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, మంచిర్యాల జిల్ల జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అన్నారు .మంచిర్యాల పట్టణం ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచార కులాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నాయకులు నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా సంచార జాతుల డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికిని ఈ రెండు ప్రభుత్వాలు ఏ ఒక్క డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు . విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో కనీసం స్థానం లేకపోవడం బాధాకరం ఇప్పటికైనా ఈ రెండు ప్రభుత్వాలు మా డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం లోని మూడో షెడ్యూల్లో సంచార కులాలను చేర్చాలని, బీసీ కమిషన్ చేత సంచార కులాలపై అధ్యయనం చేయించి అందుకు అనుగుణంగా వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు కేంద్ర ప్రభుత్వం బిసి ఎంబిసి డి ఎన్ టి లకు వేరు వేరు కమిషన్లను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చేతి వృత్తుల వారిని ఎంబీసీ జాబితాలో చేర్చాలని, 42 శాతం రిజర్వేషన్లను ఏబిసిడిల గ్రూపులుగా వర్గీకరిస్తే ఎంబీసీ డిఎన్టి కులాలకు స్థానిక సంస్థలలో అవకాశాలు లభిస్తాయి కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వర్గీకరణను అమలు చేయాలన్నారు . ఈ డిమాండ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగతిన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, చెలిమెల అంజన్న, శాఖ పూరి భీమ్సేన్, అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, నేన్నెల నరసయ్య, అంకం సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గా శరన్నవరా త్రుల నిర్వహణ

**దుర్గా నవరాత్రి ఉత్సవాలకు జిల్లాలో పూర్తిస్థాయిలో పోలీ సు బందోబస్తు ఏర్పాటు**

**దుర్గ దేవి, శారద దేవి ల నవ రాత్రి ఉత్సవ నిర్వహణ కమిటీ లతో సమన్వయ సమావేశం**

**నవరాత్రి ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవు**

**మండప నిర్మాణంలో నాణ్యమై న వస్తువులను, కర్రలను, వైర్ల ను వినియోగించాలి**

**ఈనెల 22 నుండి ప్రారంభమ వుతున్న దుర్గాదేవి, శారద మా తల నవరాత్రి ఉత్సవాలు**

**మండపాల వద్ద రాత్రి సమ యా లలో నిర్వాహక కమిటీ స భ్యులు నిద్రించే లా చూసు కో వాలి**

**పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళ కమిటీ సభ్యులు,హిందూ ఉ త్సవ సమితి సభ్యులు, నిర్వా హక కమిటీ సభ్యులు**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

దుర్గా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 22వ తారీకు నుండి దుర్గాదేవి, శార దా దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా, శరన్న వరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులచే గు రువారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చే సిన సమన్వయ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ వన్ టౌన్, టూ టౌన్, మా వల పోలీస్ స్టేషన్ పరిధిలోని, జైనథ్ పోలీస్ స్టేషన్ ల పరిధి లోని మండప కమిటీ సభ్యు లు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు జిల్లా పోలీసుల ఆ ధ్వర్యంలో నిర్వహించిన సమ న్వయ సమావేశంలో పాల్గొ న్నారు. ముఖ్యంగా శారదా దే విలు ప్రతిష్టించనున్న మహిళ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేశారు. ఈ శరన్నవరా త్రులు గతంలో మాదిరిగానే భ క్తి శ్రద్ధలతో సాంప్రదాయాలను పాటిస్తూ ప్రశాంత వాతావర ణంలో నిర్వహించ డానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స హాయ సహకారాలు అంది స్తుందని తెలిపారు. ఈ సమా వేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ని యమ నిబంధనలకు అనుగు ణంగా జిల్లాలో డీజేలకు అను మతులు ఉండవని స్పష్టం చే శారు. మండపాల నిర్వాహణ లో నాణ్యమైన వస్తువులను క ర్రలను, విద్యుత్ సామాగ్రిని, వినియోగించాలని సూచించా రు. వర్షాలు ఉన్న సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా తగు జాగ్రత్తలను చేప ట్టాలని సూచించారు. ము ఖ్యంగా కమిటీ సభ్యులు మం డపాలలో రాత్రి సమయాలలో వ్యక్తులు నిద్రించేలా చూడాల న్నారు. ఈ నవరాత్రి ఉత్సవా లలో పటిష్టమైన పోలీసు బం దోబస్తు సెక్టార్లవారిగా, క్లస్టర్ల వారిగా విభజించి ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. మహి ళలకు ఎలాంటి అత్యవసర స మయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈవ్ టీజింగ్ జరగకుండా పట్ట ణాల మండపాల వద్ద షీ టీం ద్వారా పర్యవేక్షించడం.మండ పాలలోనికి జంతువులు ప్రవే శించకుండా జాగ్రత్తలు పాటిం చాలి. ముఖ్యంగా ప్రజలు పు కార్లను నమ్మవద్దని సూ చించా రు. అర్ధరాత్రి వరకు ఇతరుల కు ఇబ్బంది కలిగించే విధంగా సౌండ్ బాక్సుల ఏర్పాటు చే యకుండా ఉండాలన్నారు. మం డప కమిటీ సభ్యులు భ క్తిశ్రద్ధలతో, నియమనిబంధన లతో ఉత్సవాల నిర్వహణ జ రగాలి. సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రజలు సామర స్యతతో, ప్రశాంత వాతావర ణంలో శాంతి భద్రతలను కా పాడుకుంటూ శరన్న వరాత్రి ఉత్సవాల నిర్వహణ జరగాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీలు పోతారం శ్రీ నివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హిం దు ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు,ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ సిఐ లు బి సునీల్ కుమార్, కె నాగ రాజు, కె ఫణిదర్, డి సాయి నాథ్, ప్రణయ్ కుమార్, ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి





**రాయి సెంటర్ల ఆదివాసుల డిమాండ్**

**లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**రాయిసెంటర్ల ఆదివాసుల తీర్మానం**

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 18

బజార్హత్నూర్, గిరిజనులుగా కొనసాగుతున్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ. బజార్హత్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఉద్యమాల రాయి సెంటర్ మేడి జాతర్ల పేందూరు ఈశ్వర్.రాయి సెంటర్ మడగూడ తోడషం నాగోరావ్. రాయి సెంటర్ల ఆదివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బజార్హత్నూర్ మండలంలోని నిర్వహించిన సమావేశంలో పెద్ద ఎత్తున ఆదివాసులు పాల్గొని. ఏన్ల తరబడి జిల్లాలోని ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా ఎస్టీలుగా కొనసాగుతూ అసలైన ఆదివాసులకు అంది ప్రభుత్వ ఫలాలను అనుభవిస్తున్న లంబాడాలను వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని. వారికి ఎస్టీ ధ్రువపత్రాలు జారీ చేయవద్దని డిమాండ్ చేశారు. వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గురువారం బజార్హత్నూర్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం. గొడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ. రాయి సెంటర్లలోని అన్ని ఆదివాసి 9 తెగల కుల సంఘాల నాయకులు కుల పెద్దలు ఏకిగ్రీవత్మకంగా. సుప్రీంకోర్టులో ఆదివాసి లంబాడీల పై కేసు నడుస్తున్న కారణంగా తీర్పు వచ్చే వరకు ధ్రువపత్రాలు నిలిపివేయాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1976 తర్వాత వారు ఏ కులంలో ఉన్నారో వారు వారి యొక్క స్థితిగతులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివేదిక సుప్రీంకోర్టుకు పంపించాలి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిలిపివేయాలి. లంబాడా సుగాలి బంజారా వారికి అవకాశం ఇవ్వరాదు. చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించాలి. పై విషయము అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఉన్నత న్యాయస్థానానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ఉయ్కే సుదర్శన్ జిల్లా ఆదివాసి ప్రధాన్ అధ్యక్షులు. నైతం రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్. శిడం మానిక్ ఎక్స్ ఎంపీపీ. లక్ష్మణ్. ప్రకాష్. భీమ్రావు. మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ జయంతి వరకు బిజెపి శ్రేణుల సేవా కార్యక్రమాలు

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)





సమాజానికి స్ఫూర్తినిచ్చేలా ప్ర ధాని నరేంద్ర మోడీ జన్మదినం నుండి మొదలుకొని మహాత్మ గాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీ వరకు బీజేపీ పార్టీ శ్రేణు లు సామాజిక సేవాకార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుం దని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు.నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమం లో భాగంగా ఆదిలాబాద్ లోని ఖా నాపూర్ చెరువు కట్ట వద్దబతు కమ్మ ఘాట్ లో గురువారం ని ర్వహించిన స్వచ్ఛ భారత్ కా ర్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి బతుక మ్మ ఘాట్ వద్ద చెత్త, చెదారా న్ని తొలగించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంక ర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచమంతా సమర్థిస్తుందని అన్నారు. దేశ ప్రజలందరూ కోరుకున్న విధం గా ప్రపంచానికే భారతదేశ నా యకత్వం వహించాలనే విధం గా ప్రధాని మోదీ నేతృత్వంలో ఆదిశగా దేశం పయనిస్తుంద న్నారు. ఏక్కడ ఉన్న భారత దే శ ఆర్థిక వ్యవస్థ నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవ స్థానం దగ్గరలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అ ధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్, నాయకులు గందే విజయ్, గం దే కృష్ణ, జోగు రవి,రాజేష్, ది నేష్ మాటోలియా, బోయర్ వి జయ్, రాజేష్, ప్రవీణ్, వేద వ్యాస్ ముకున్ రావు,అశోక్ రెడ్డి, నగేష్, తదితరులు పాల్గొ న్నారు.

## పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).

పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర (ఎం. ఎస్. పి) కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివిధ రకాల పింఛన్ దారులకు 6000,4000 పెంచాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్




౦౦౦౦సారంగాపూర్, సెప్టెంబర్, 18, (ప్రజాజోతి)

మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు మరియు బీడీ కార్మికులకు చేనేత కార్మికులకు ఒంటరి మహిళలు కండరాల అక్షినిత వ్యాధి సంబంధించిన వాళ్లకు వితంతువులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఎన్నికల్లో పెంచుతానన్న పెన్షన్ దారులకు 2000 రూపాయల నుంచి 4000 రూపాయలు నా వికలాంగులకు 4000 రూపాయల నుంచి 6000 రూపాయలు ఇస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని అయినా కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వము ఇంతవరకు పెన్షన్ దారులకు విషయంలో ఇలాంటి స్పందన లేకుండా నడుస్తున్నది దీనిని ప్రతిపక్షం కూడా పట్టించుకోలేకపోతున్నది ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వికలాంగుల వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం చేయడం జరుగుతున్నదని అందులో భాగంగా సారంగాపూర్ మండల్ లోని తహసీల్దార్ కార్యాలయము ముట్టడి చేయడం జరిగిందని వికలాంగులు పెన్షన్ దారులు వారి యొక్క సమస్యపై ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంస్థల నాయకులు వచ్చి తహసీల్దార్ సంధ్యరని కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సారంగాపూర్ మండల్ అధ్యక్షులు కత్తెరపాక శంకర్,కొలగని రాజు,దశరథ్ వీఎస్పీఎస్ రమేష్ రెడ్డి, దాసరి శేఖర్, విజయలక్ష్మి,కుతడి సాయి రొడ్డ గంగమని,కుతడి పోశెట్టి, నాయకులు పాల్గొని తహసీల్దార్ కార్యక్రమాన్ని ముట్టడిని విజయవంతం చేశామని పెన్షన్ పెంచక పోతే రేవంత్ రెడ్డి సర్కారు రాబోయే రోజుల్లో హైదరాబాదులో జరగబోయే మహా వికలాంగుల సభ ఏర్పాటు చేస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి తరపున మరియు పెన్షన్ దారుల తరపున డిమాండ్ చేసారు.

## విశ్వకర్మల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)



మరాఠి విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి తన వంతు కృ షి చేస్తానని ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురు వారం ఆదిలాబాద్ పట్టణంలో ని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో జరిగిన విశ్వకర్మ జ యంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విశ్వకర్మల ఆ లయ నిర్మాణం కోసం స్థలం కే టాయింపు విషయమై కలెక్టర్ కు సిఫారసు చేస్తానని తెలిపా రు. ఆధునిక యంత్రాల వలన వండ్రంగి కుల వృత్తులు దూర మయ్యాయన్నారు. స్కిల్ డెవ లప్ మెంట్ విషయంలో తగిన ప్రాధాన్యత కల్పించే విషయం లో కృషి చేస్తానని తెలిపారు. అన్నిరంగాల్లో మరాఠి విశ్వ క ర్మలు అభివృద్ధి చెందాలన్నా రు. కులస్తులలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాన న్నారు. విశ్వకర్మలకు ఏ చిన్న కష్టమొచ్చినా తన అండగా ఉంటానని తెలిపారు. అనంత రం ఆలయ మఠాధి పతి యో గానంద సరస్వతి ని సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, కలాల శ్రీనివా స్, సంజయ్ గుండావార్, ము నిగేలా విట్టల్, లోక ప్రవీణ్ రె డ్డి, తమ్మల చందు, ఇందర్ వా మన్, మినుకు నారాయణ రె డ్డి, మహేందర్,తిప్పిరెడ్డి విట్టల్ రెడ్డి, డేర్ కృష్ణా రెడ్డి, ఉమా మ హేశ్వరి, గంగామణి, రమ, వి శ్వకర్మ మరాఠీ వడ్రంగి సంఘ అధ్యక్షుడు జాన్వె సంతోష్, ప్రధాన కార్యదర్శి దిలీప్, నా యకులు కయార్కర్ విలాస్, లాOడె. విలాస్, గౌకార్ హ న్మండ్లు, గౌకార్ అనిల్ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మాతృ వందన యోజన



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 18 సెప్టెంబర్

బజార్హత్నూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి మాతృ వందన యోజన భాగంగా పీహెచ్సీ లో( టీబి) ఆఫీసర్ డాక్టర్ సుమలత రికార్డులను పరిశీలించి రోగులకు మందులు పంపిణీ చేశారు.అనంతరం చింతల్ సాంగి గ్రామంలో గర్భిణీలకు బాలింతలకు. వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.ముఖ్యంగా రక్తహీనత పరీక్షలు చేసి. టీబీ వ్యాధిగ్రస్తులు. వృద్ధులు .గర్భిణీ స్త్రీలు. పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రు పాలు పట్టాలి వారి ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని తల్లులు మరియు శిశువుల శ్రేయస్సును ప్రోత్సహించడానికి అవసరమైన పోషకాలను.మరియు సమయానికి టీకాలు మందులు పొందెల చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఆర్థిక ప్రోత్సహ కాలను అందించడం ద్వారా సంస్థా గత ప్రసవాలను ఎంచుకునేలా ప్రోత్సహిస్తుంది వృత్తిపరమైన వైద్య సంరక్షణ సురక్షితమైన ప్రసవ వాతావరణాన్ని నిర్ధారించడం ద్వారా మాతృ మరియు శిశు మరణాల రేటును తగ్గిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ భీమ్రావు.హెచ్ ఎస్ ఓ సూర్య ప్రకాష్. ఎం ఎల్ హెచ్ పి రవళి.సూపర్వైజర్ రవీందర్. హెచ్ ఏ జి రమేష్. ఏఎన్ఎం శ్రీదేవి. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సమాజంలో విశ్వకర్మల పాత్ర వెలకట్ట లేనిది

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ప్రస్తుత సమాజంలో విశ్వకర్మ పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భగ వాన్ విశ్వకర్మ జయంతి వేడుక లను గురువారం విశ్వకర్మ మ రాఠీ సంఘం ఆధ్వర్యంలో గో పాలకృష్ణ మఠంలో ఘనంగా నిర్వహించారు. అలాగే బ్రహ్మం గారి గుడి దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఆయన ము ఖ్యఅతిథి హాజరై విశ్వకర్మ విగ్ర హానికి పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నిర్మా ణంలో విశ్వకర్మ పాత్ర ఏనలేని దని పేర్కొన్నారు. కులస్తులంద ఐక్యంగా ఉంటేనే తమ హక్కు లను సాధించు కోవచ్చని పేర్కొ న్నారు.జిల్లా కేంద్రంలో ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించే లా కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. గోపాలకృష్ణ పీఠాధి పతి యోగానంద సరస్వతి మాట్లాడుతూ ప్రతిరోజు విశ్వ కర్మను పూజిస్తే మోక్షం లభి స్తుందని అన్నారు. అధ్యక్ష,ప్ర ధాన కార్యదర్శులు చిక్కాల ద త్తు, సంఘం జిల్లా అధ్యక్ష కా ర్యదర్శులు జాన్వె సంతోష్, ఏం దిలీప్, వివిధ మండలల కులస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## దివ్యాంగులకు అండగా న్యాయ సేవ




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).

సీనియర్ సివిల్ జడ్జి రాధిక దివ్యాంగుల కు అండగా న్యాయ సేవాసంస్థ సేవలు వుంటాయని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాసంస్థ కార్యదర్శి రాధిక అన్నారు.సోన్ భవిత కేంద్రంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల చిన్నారుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గోన్నారు. మీ పిల్లల సమస్యలను తమ దృష్టికి తీసుక వస్తే న్యాయ సేవ సంస్థ అండగా నిలుస్తుందని వివరించారు.పిల్లల అవసరాలను సమస్యలపై అవగాహన కలిగివుండాలని సూచించారు.దివ్యాంగుల పిల్లలకు అవసరమైన సదుపాయాలకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్ , మండల విద్యాధికారి పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ఆరాధన సమన్వయకర్త ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర అందజేసిన జామ్ యూత్ సభ్యులు

సారంగాపూర్, సెప్టెంబర్, 18, (ప్రజాజోతి)



ఆలూరు గ్రమంలో ఒక నీరుపెద కుటుంబానికి చెందిన వృద్దా దంపతులకు జాం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు నిత్యావసర సరుకులు అందజేశారు, యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో శ్రీకృష్ణటమి రోజు ఉట్టి కొట్టె కార్యక్రమంలో వచ్చిన డబ్బులతో ఒక పెద కుటంబానికి నిత్యావసర సరుకులు అందజేసారులని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పలువురు వీరికి అన్నారు. ఈ కార్యక్రమం లో రవి దేవేందర్, ప్రవీణ్ సాగర్ రవి రాములు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించిన ఎమ్మెల్యే అనిల్ జాద వ్**
**రోజురోజుకూ కాళీ అవుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ**
**రానున్న రోజుల్లో గులాబీ జెం డా రెప రేప లాడుతుంది**
**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**




ఇచ్చోడ , సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ఇచ్చొడ మండలంలోని గేర్జామ్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ వారికి గులాబీ కండువా క ప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు పె ద్ది రవి, కత్తురి మహేందర్, శ్రీగ ద్దె శ్రీకార్, రాకేష్,గుర్రం శివ, ఉ మేష్ యువకులు అనిల్ జాద వ్ సమక్షంలో బీఆర్ఎస్ కండు వా కప్పుకున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు పా ర్టీ బలోపేతానికి కృషి చేయా లని, రానున్న రోజుల్లో యువ కులదే భవిష్యత్తు అని అన్నా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు వెంకటేష్, ర వి, మనోహర్, గోవర్ధన్, గంగా రాం, చంద్రమోహన్, సురేష్, శ్రీ దర్, అనిల్, బోజన్న, దీపక్, శ్రీ రాములు, లక్ష్మీనారాయణ త దితరులు ఉన్నారు.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గోదావరి పరివా హక ప్రాంతాల్లో ఇబ్బందులు

**తక్షణమే ప్రాజెక్టు గేట్లు ఎత్తివే యించండి**
**జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి తో ఫోన్ మాట్లాడిన ఎమ్మెల్యే**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)




మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుందని, దీం తో పంటలు దెబ్బ తినడంతో పాటు పరివాహక ప్రాంతాల ప్ర జలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, తక్షణమే శ్రీరాం సా గర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేయిం చాలని ముధోల్ ఎమ్మెల్యే ప వర్ రామరావ్ పటేల్ జిల్లా ఇ న్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారా వును కోరారు. మహారాష్ట్రలో గల విష్ణుపురి ప్రాజెక్టు నుండి లక్ష క్యూసెక్కుల వరద నీరు రా వడంతో ప్రమాదం పొంచి ఉం దన్నారు. గత వారం రోజుల క్రి తం కురిసిన భారీ వర్షాలకు ఏదైతే పరిస్థితి ఉందో బాసర లో ఇప్పుడు అదే పరిస్థితి ఉం దని తక్షణమే అధికారులు స్పందించి, గేట్లు తెరిపించేలా చొరవ చూపాలన్నారు. ఇందు కు మంత్రి సానుకూలంగా స్పం దించి అధికారులతో ఫోన్లో ఆదే శాలు జారీ చేశారు.

## భైంసా ( లింగి) నుండి నిగ్వ ఎం.హె చ్ బోర్డర్ వరకు రోడ్ నిర్మాణానికి రూ 20 కోట్లు

**కేంద్ర నిధులతో రోడ్ల నిర్మాణం**
**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని కేంద్ర ప్రభుత్వ సి. ఐ ఆర్ ఎఫ్. నిధులు 20 కోట్ల తో భైంసా నుండి వయా లింగి టూ నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 12 కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ము ధోల్ ఎమ్మెల్యే పవార్ రామరా వ్ పటేల్ తెలిపారు. దీనికి సం బందించిన నిధుల వివరాలను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసిందని త్వరలో పను లు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఇందులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నా మన్నారు. రోడ్ నిర్మాణం పూర్త యితే ప్రజలకు రవాణా సౌక ర్యం మరింత మెరుగవుతుంద న్నారు.

## మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య శతక పద్య పోటీలు

ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి )

జిల్లా ఏకలవ్య ఫౌండేషన్ విద్యావాహిని ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు శతక పద్య పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, వెన్నం అంజయ్య, మేనక వినోద్రాజ్, నామాల సురేష్ కుమార్,రాపర్తి కిషన్ ప్రసాద్,బాదోల్ల రవికుమార్ ల ఆధ్వర్యంలో సీనియర్,జూనియర్ విద్యార్థులకు వేరువేరుగా నిత్యజీవితం లో కంప్యూటర్ పాత్ర అనే అంశంపై వ్యాస రచన నిర్వహించారు.అదే విధంగా సీనియర్, జూనియర్ విభాగం లో ఎక్కువ శతక పద్యాలు కంఠతా చదివిన విద్యార్థులను విజేతలుగా ప్రకటించారు.శతక పద్య పోటీల్లో లక్ష్మీలతిక,ఖుషీ,దీప్తి, ప్రజ్ఞస్య,పాండురంగ,సాత్విక లు, వ్యాస రచనలో మల్లికార్జున,ఉదయ్,నిశిత, మహశ్వర్, ప్రిన్సీ, ఫాతిమా ఉమేజా లు గెలుపొందారు. వీరికి విడిసి నాయకులు రాచ లక్ష్మణ్,స్వామి, గజేందర్, ఉపేందర్, గిరి, ఉపాధ్యాయులు తొంటి శంకర్,శోభారాణి, ఇమ్రాన్, ఫరాజ్,విజయకుమార్,షఫి, లక్ష్మణ్ రావు,స్వప్న,గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోటపల్లి మండలం సిర్సా రైతువేదిక వద్ద యూరియా కోసం బారులుతీరిన రైతులు....

కోటపల్లి : సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ఠాకూర్ సుశీల్ కుమార్



ఈరోజు యూరియా ఇస్తున్నారు అనే సమాచారం తో ఉదయమే రైతు వేదిక కు చేరుకొని అధికారుల కోసం నిరీక్షిస్తున్న అన్నదాతలు....
ఈ కష్టం ఇంకెన్నాళ్లు...
రైతుల ఇబ్బందులు తొలిగేదెన్నడు

## ఉపాధ్యాయ సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేస్తాం

**నూతన ఎస్టియు అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్ శ్యామకృష్ణప్రసాద్**




ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

ఉపాధ్యాయుల సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేస్తామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల శాఖ ఎస్టియు నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులు తంగళ్ళపల్లి గంగాధర్ అన్నారు బుధవారం రాత్రి ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు ప్రమాణ స్వీకార అనంతరం వివిధ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు భూక్యా గోవింద్ నాందేవ్ వాల్గాట్ శ్రీనివాస్ భీమలింగు వి రమేష్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి మృతి పట్ల ప్రకాడ సంతాపం

**తెలియజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి నల్లమాద పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు ఈ సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జపటేల్ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాదులోని జె ఆర్ ఎస్ కన్వెన్షన్ లో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలిసి ఆయన తండ్రి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మంత్ర రాజం శ్యామ కృష్ణప్రసాద్

ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి )




గురుపూజోత్సవం సందర్భంగా నిర్మల్ ఖానాపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్తనపల్లికి చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంత్రరాజం రామకృష్ణ ప్రసాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఉన్నత విద్యాధికారి స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ఆదుకున్నారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు రామకృష్ణ ప్రసాద్ ను ఖానాపూర్ పట్టణవాసులతో సహా సహచర ఉపాధ్యాయ శ్రేయోభిలాషులు మిత్రబృందం కుటుంబ సభ్యులు హర్షం వెలిబుచ్చారు

## బీఆర్ఎస్ అయిపోయింది త్వరలో కాంగ్రెస్ ఖతం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, మరికొన్ని రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పని సై తం అయిపోతోందని, అలాంటి పార్టీల నాయకుల గురించ మాట్లాడడం సమయం వృధా అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. సాత్నా ల మండలంలోని జామిని, జం గు గూడ గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలకు చెందిన పలువు రు నాయకులు ఎమ్మెల్యే సమ క్షంలో బిబీజేపీ లో చేరారు. వా రికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రైతు చేనులో బోరుబావితో పాటు కరెంటు, 90% సబ్సిడీతో ఫెన్సింగ్ నిర్మా ణం చేయాలనేదే తన లక్ష్యమ ని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కరుణాకర్ రెడ్డి, సుభాష్, రమే ష్, రోహిదాస్, రాము, మీరా బాయి, రేణుకా బాయి, ఆనం ద్ రావు, అశోక్ రెడ్డి, ముకుంద రావు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల సంఘం సమ స్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)



గొర్ల కాపరుల సంఘం సమ స్యల పరిష్కరిస్తానని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పయల్ శంకర్ పేర్కొన్నారు. గొర్ల కాపరుల సం ఘం ఎన్నిక కాగా జిల్లా అధ్య క్షులుగా సాయి చైతన్య, ఉపా ధ్యక్షులు గా కేమ రాకేష్ గురు వారం ఎమ్మెల్యే పాయల్ శంక ర్ ని కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారి తో పాటు గొర్ల కాపరుల సంఘ నాయకులు తదితరులున్నా రు.

# ఉత్సవాలకు ముస్తాబవుతున్న బాసర క్షేత్రం

**సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ,ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**
**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ**
**సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక చర్యలు**
**దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).

జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసరలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలి

**-బోథ్ ఎంపిడిఓ రమేష్**

బోథ్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)



బాలల పరిరక్షణ కి ప్రతి ఒక్కరు తోడ్పాటు అవసరం అని బోథ్ ఎంపిడిఓ రమేష్ అన్నారు. గురువారం బోథ్ మండల కేంద్రంలో మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం చేశారుబాలల పరిరక్షణ కమిటీ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎంపీడీఓ రమేష్ హాజరు అయ్యారు ఈ బాలల పరిరక్షణ కమిటీకి అంగన్వాడీ సూపర్వైజర్ కన్వీనర్ గా ఉంటూ మండల అధికారులు అయినటువంటి తాహాసిల్దార్, ఎంపీడీవో ఎంఈఓ ,ఏపీఓ ,ఏపీఎం మండల సమాఖ్య ప్రెసిడెంట్ ,ఎన్జీవో సభ్యులు కిషోర్ బాలికలు కమిటీ సభ్యులుగా ఉంటారు ఈ కార్యక్రమం ఉద్దేశించి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలందరూ వారి హక్కులను యధావిధిగా పొందేలా చూడాలని గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటీ తప్పనిసరిగా ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న పిల్లలందరూ వారి హక్కులని పొందే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ మాట్లాడుతూ అనాధ బాలలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతినెల 4000 రూపాయలు అందే విధంగా కమిటీ చర్యలు తీసుకోవాలని గ్రామంలో బాల కార్మికులు బాల్యవివాహాలు జరగకుండా చూడాలని గ్రామం లోని ప్రతి బాల బాలికలందరూ పాఠశాలలో తప్పనిసరిగా చదువుకునే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ పిల్లలకి చదువు అన్నది చాలా ముఖ్యమని చెప్పి ప్రతి పిల్లాడు బడిలో చేరే విధంగా మనం చూడాలని చెప్పారు. కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ కిషోర బాలికలు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. ఆగ్రహించిన ప్రజలు





**అటవీ శాఖ కార్యాలయం ముట్టడి.. బైఠాయించి ధర్నా**
**వదిలేవరకు వెళ్ళమని కూర్చున్న గ్రామస్తులు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. గురువారం సా యంత్రం అటవీ ప్రాంతం నుం చి ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను తీసుకు వస్తున్న రెండు ట్రాక్టర్ల ను అటవీశాఖ అధికారులు పట్టుకొని కార్యాలయానికి తర లించారు. దీంతో అటవీశాఖ అధికారులకు గ్రామస్తులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీం తో ఆగ్రహించిన గ్రామస్తులు స్థానిక అటవీశాఖ కార్యాల యాన్ని ముట్టడించారు. అటవీ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అటవి శాఖ అధికారులకు, గ్రా మస్తులకు తీవ్ర వాగ్వాదం చో టుచేసుకుంది. డిప్యూటీ రేంజ్ అధికారి చందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఈ ట్రాక్టర్లను పట్టుకు న్నారు. డిప్యూటీ ఎఫ్ఆర్ వో నువ్వు సస్పెండ్ చేయాలని గ్రా మస్తులు డిమాండ్ చేస్తూ అ టవీశాఖ



కార్యాలయం ఎదుట బటాయించారు. డిప్యూటీ ఎఫ్ ఆర్ఓ చందర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డాక్టర్ వాటిని వది లి వేసే వరకు ఇక్కడ నుంచి కదలమంటూ భీష్మించుకొని కూర్చున్నారు. అటవీ శాఖ అ ధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే కొందరు నాయకులు అందరూ ఏకమై కల్పించుకుని ఈ ఘటనను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ల దృష్టికి పోన్ ద్వారా తీసుకు వెళ్లారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెచ్చుకున్న ఇసుకను వదలా లని ఎమ్మెల్యేలు డిప్యూటీ ఎఫ్ ఆర్ఓ కు విజ్ఞప్తి చేశారు. అయి నప్పటికీ ఎమ్మెల్యేలు చెప్పినా, ఎంపీలు చెప్పినా వదుల బో మని డిప్యూటీ ఎఫ్ఆర్ఓ చం దర్ రెడ్డి కరా కండిగా చెప్పడం తో ఫారెస్ట్ కార్యాలయం ఎదు టనే వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కు దిగారు. స్థానిక ఎ స్సై పూజ కల్పించుకుని గ్రామ స్తులను మెప్పించి ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేసిన ప్పటికీ వారు ఏమాత్రం విన కుండా అక్కడే బైటాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టా రు. రాత్రి 9 గంటల వరకు కూ డా ఎలాంటి స్పందన రాక పో వడంతో ధర్నా చేస్తూనే ఉన్నా రు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తప్పనిసరి అవసరమని, అను మతులు ఇవ్వాలని వారు డి మాండ్ చేశారు. ఇసుక ట్రాక్టర్ల ను వదిలి వరకు ఆందోళన విర మించేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు.

## ఘనంగా హిందీ దివస్




ఇచ్చోడ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ లో ఈరోజు హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రే డెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ అధ్యాపకులు ఫారూఖ్ హిందీ భాషా సాహిత్యం ప్రా ముఖ్యతను తెలియజేశారు. హిందీ భాష జాతీయ సమైక్య తకు దోహదపడుతుందని, హిందీ భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందీ భాష సాహిత్యం నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ వ్యక్తి త్వ వికాసాన్ని పెంపొందించు కోవచ్చు అని అన్నారు. ఈ కా ర్యక్రమానికి హెడ్డి, పార్ట్మెంట్ ఆ ఫ్ ఇంగ్లీష్ డి దయాకర్, అసి స్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ స మన్వయకర్తగా వ్యవహరించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పీ ప్రభాస్ ప్రభా త్ రావు, విజయ కుమార్, డా క్టర్ జె తిరుపతి, సుభాష్, బా లకృష్ణ, విజయలక్ష్మి, విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేల మేలు చేసే వెదురు

**ప్లాస్టిక్ వస్తువుల వాడకం వద్దు - వెదురు వస్తువులే ముద్దు**
**జిల్లాకేంద్రంలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).





జిల్లా కేంద్రంలోని పిఆర్టీయు భవన్ లో జిల్లా అధ్యకుడు సిలివేరి లక్ష్మీ నర్సయ్య అధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మేదరి కులస్తులు వారి కుల దైవం అయిన కంకాలమ్మ కు పూజ చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ, మేదరులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, ప్రభుత్వ పథకాలలో మేధరులకు అవకాశాలు కల్పించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ జాబితాలో మహేంద్రులు ఉన్నారని, ఉమ్మడి రాష్ట్రాల్లో బీసీ – ఏ జాబితాలో ఉన్నారన్నారు. తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు .వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్యవసరాలకు వెదురుతో తయారుచేసిన వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి తయారీలో నైపుణ్యం ప్రదర్శించే కార్మికులను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వస్తువులకు బదులు వెదురు వస్తువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరే దశరథ్, రాష్ట్ర, జిల్లా నాయకులు మదిరె కృష్ణ మోహన్, రామ్మోహన్, ఎనుగందుల రాజేందర్, ఎనుగందుల రాజన్న, మదిరె శ్రీనివాస్, కనికరం శేఖర్, బొమ్మిడి మహేశ్వర్, కనికరం రవి, ఊరే రాజేశ్వర్, మదిరె మురళి, ఎనుగందుల వెంకటేష్, బొమ్మిడి రాజేందర్, పిల్లి సాయి కుమార్, మేదరి కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బోటింగ్ సాధ్యాసాధ్యాల పరిశీలన



బోథ్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)



బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతంలో గురువారం అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్ ఆధ్వర్యంలో కోయాన రాఫ్టింగ్ శిక్షకుల చేత బోటింగ్ సాధ్యసాధ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ప్రకృతికి నిలయం పోచ్చెర జలపాతం అని తెలిపారు. అలాగే అపార జల వనరులను కలిగి ఉన్న ఈ ప్రాంతం వద్ద పర్యాటక రంగంగా మరింతగా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దృష్టి సారించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలోని మహాబలేశ్వర్ ప్రాంతానికి చెందిన కోయానా రాఫ్టింగ్ సంస్థ చేత జలపాతం వద్ద బోట్ రఫ్టింగ్ వీలయ్యే అవకాశాన్నిపరిశీలించినట్లు పేర్కొన్నారు. పొచ్చెర జలపాతం నుండి కుప్టి వరకు బోటింగ్ ద్వారా ప్రవాహంలో ప్రయాణించారు.ముఖ్యంగా ఈ విషయాన్ని గూర్చి జిల్లా డిటిపిసి కమిటీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ఎఫ్ఆర్ఓ సంతోష్, పాత్రికేయులు, మల్లేష్, దాసరి పురుషోత్తం, నల్ల చంద్రకాంత్ రెడ్డి, ప్రకృతి ప్రేమికుడు, షేక్ అలీ, వెండి పృథ్వి, అబ్దుల్ రావుఫ్, కోయానా రాఫ్టింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో ఫారెస్ట్ అధికా రులపై, పోలీసులపై దాడి చేసిన ప్రధాన నిందితుడి అరెస్ట్

**తప్పించుకొని తిరుగుతూ ఉం డగా చాకచక్యంగా పట్టుకోవ డం జరిగింది**

**ఇదివరకే చాలా కేసులలో కీల కంగా వ్యవహరించి తప్పించు కుని తిరుగుతున్న నిందితుడు**

**16న సిరిచల్మ లో బాధితుని షట్టర్ దౌర్జన్యంగా తీసివేసినం దుకు ఎక్స్టార్షన్ కేసు నమో దు అరెస్టు, రిమాండ్**

**ఇప్పటికే ఇతనిపై 8 కేసులు నమోదు : ఇచ్చోడా సీఐ బండారి రాజు**

ఇచ్చోడ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం లో ఫారెస్ట్ అధికారులపై పోలీసు అధికారుల పై దాడి చేసిన ఘ టనలో ప్రధాన నిందితుడుగా వ్యవహరించిన షేక్ అల్తాఫ్ ను గురువారం అరెస్టు చేసి రిమాం డ్ కు తరలించడం జరిగిందని ఇచ్చోడ సీఐ బండారి రాజు తె లిపారు. ఇదివరకే 7 కేసుల లో ప్రధాన నిందితుడుగా ఉన్న షేక్ అల్తాఫ్ ఇన్ని రోజులు పోలీ సులకు చిక్కకుండా తప్పించు కుని తిరుగుతూ ఉండగా గు రు వారం చాకచక్యంగా పట్టు కోవడం జరిగింది అని తెలిపా రు. గత 16వ తారీకు నాడు సిరిచెల్మ గ్రామంలో నేతుల నా రాయణ అనే వ్యక్తి షట్టర్ ను దౌర్జన్యం గా తీసివేసేందుకు ప్ర యత్నించాడని, అందుకు బా ధితుని ఫిర్యాదు మేరకు ఇచ్చో డ పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేసి విచారణ చేపట్టగా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ఎక్స్టార్షన్ కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. ఇదివరకు నమోదైన కేసులలో హైకోర్టు ద్వారా బెల్ తీసుకువచ్చిన వి షయాన్ని గుర్తు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారి పట్ల జిల్లా పోలీస్ యం త్రాంగం కఠినంగా వ్యవహరి స్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోదని హెచ్చరించా రు. పలు కేసులలో ప్రధాన నిం దితుడుగా ఉండి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న టు వంటి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరి గిందనీ తెలిపారు.



# జిల్లాస్థాయిలో పోలీసులకు క్రికెట్ టోర్నమెంట్ పూర్తి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. క్రీడలతో మానసిక ఉల్లాసం, ప్రశాంతత**

**4 రోజుల పాటు జిల్లాలో పోలీ సులకు క్రికెట్ టోర్నమెంట్ ని ర్వాహణ**

**ఏడు బృందాలుగా ఉండి క్రికెట్ టోర్నమెంట్ ఆడిన జిల్లా పోలీ సు యంత్రాంగం**

**పోలీస్ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో నాలుగు రోజులపాటు క్రికె ట్ టోర్నమెంట్**

**టోర్నమెంట్ విజేత సూపర్ స్ట్రై కర్స్, రనరప్ ఆదిలాబాద్ రా యల్స్**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీ డాకారులకు అవార్డులు అంద జేత**







ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

నిరంతరం ప్రజాసేవలో, ప్రజల రక్షణకై 24 గంటలు విధులలో నిమగ్నమై ఉండే జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆటవిడుపుగా ఉండేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ఆలోచన మేరకు జిల్లాలోని నాలుగు రో జుల పాటు క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ మైదానం లో ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. గురువా రం చివరి రోజు ముగింపు కా ర్యక్రమం సందర్భంగా గెలుపొం దిన సూపర్ స్ట్రైకర్స్ బృందాని కి మొదటి బహుమతి,రన్నరప్ గా నిలిచిన ఆదిలాబాద్ రా యల్స్ బృందానికి రెండవ బ హుమతిని అందజేసి ప్రోత్స హించారు. మొత్తం జిల్లా పోలీ సు యంత్రాంగాన్ని ఏడు బృం దాలుగా విభజించి నాలుగు రోజులపాటు క్రికెట్ టోర్నమెం టు లో సిబ్బంది పాల్గొనే విధం గా, 18 వ తారీకు చివరి మ్యా చ్ ను నిర్వహించి టోర్నమెంటు ను విజయవంతంగా పూర్తి చేశారు. ఏడు బృందాలలో అ న్ని స్థాయి అధికారులు సిబ్బం ది, పాల్గొంటూ పోటీలను నిర్వ హించనున్నారు. పోటీలలో భా గంగా చివరి మ్యాచ్ ను జిల్లా ఎస్పీ టాస్ వేసి ప్రారంభించా రు చివరి మ్యాచ్ ఆదిలాబాద్ రాయల్స్, సూపర్ స్ట్రైకర్స్ 12 ఓవర్ల మ్యాచ్ ను ఆడారు. మొ త్తంగా ఏడు బృందాలలో టీ ముకు 15 మంది చొప్పున 11 మంది ఆడుతూ దాదాపు 100 మంది పోలీసు అధికారులు, సి బ్బంది ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆదనపు ఎస్పీ బి సు రేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వే ఇన్స్పెక్టర్లు, ఎ స్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో మాహ్ స్వస్థ్ నా రీ స్వసక్త్ అభియాన్




సిరికొండ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిరికొండ ఆద్వర్యంలో ఎం ఎల్ ఎచ్ పి /సిఎచ్ ఓ మహ్ స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ ఎన్ ఎస్ పి ఎ) కార్యక్ర మం సిరికొండ మండలంలోని గంగ పుత్ర కమ్యూనిటీ హల్ లో వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోగుల ను పరీక్షించి, మందులను పం పిణీ చేశారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అ న్నారు. రక్తపోటు, మధు మే హం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి నాన్-కమ్యూనికబుల్ వ్యాధులకు స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ ఎం లు జారుబాయి, సుశీల, ఆశా లు జ్యోతి, దైవశీల, రమాదేవి, కౌశల్య పాల్గొన్నారు.

## బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, సెప్టెంబర్ 18



బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవల కొరకు మరో నూతన భవనం నిర్మాణం కొరకు 4 కోట్ల నిధులు మంజూరు చేయించాం అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఈ సి జి మిషనరీ కొరకు ఇటీవలే హెల్త్ కమిషనర్ ని కలవడం జరిగిందని,మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పలు రోగులను పలకరించి డాక్టరలతో మాట్లాడి వారి ఆరోగ్య క్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ముందస్తుగానే ఆసుపత్రిలో పరికరాల కొరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఇటీవల హైదరాబాద్ లో కమిషనర్ ని కలిసి ఈసిజి మిషనరీ మంజూరు చేయాలని కోరడం జరిగిందని, వీరి వెంట మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, చంద్రమోహన్, రఫీ, ఇఫ్తేకార్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలకు ఏది అడ్డు కట్ట......? నకిలీ విత్తనాలతో పంట నష్ట పోయిన రైతు




కడెం,సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):

ఆరుగాలం కష్టపడే రైతన్న బాగుంటేనే దేశమంతా బాగుం టుందన్న నినాదం, మాటల తూటాలకే పరిమితమవుతుం ది. ప్రభుత్వం ఒకవైపు నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమై న విత్తనాలు ఎంచుకొని పంట ను పండిం చాలని ప్రభుత్వ అధికారులు ప్రచారం ఓవర్ ఎత్తిస్తున్నప్పటికీ అవి కేవలం ప్రచారానికే పరిమితం అవుతు న్నాయి. సంబంధిత అధికారు ల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల వ్యాపారులు విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. నాణ్యమైన విత్త నాల ముసుగులో నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నారు. రైతుల నుండి అనేక ఫిర్యాదు లు వస్తున్నా అధికారులు ఏ మాత్రం పట్టించు కోలేక పోతున్నారు. వివరాల్లోకి వెళితే క డెం మండలంలోని ధర్మాజీ పేట్ గ్రామానికి చెందిన అర్కల రాజేష్ గత జూన్ చివరి మా సంలో కడం మండల కేంద్రంలో ని శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్ లో హిమాలయ గ్రీన్ 143 అనే వి త్తనాలను 3 బ్యాగులు కొనుగో లు చేసి, రెండు ఎకరాలలో వ రి నాటు వేసుకున్నాడు. నాటు వేసిన 24 రోజుల తర్వాత రెం డు ఎకరాలలో వరి గోలుకలు గా వరి కర్రలుగా మారి పోతు న్నాయి. ఆ రైతు తన పంట ను గుర్తించి,విత్తనాలు కొనుగో లు చేసిన ఫర్టిలైజర్ యజమా ని సురేందర్ ను కలిసి, నకిలీ విత్తనాలు విక్రయించారని, వ రి కర్రలు వరి గోలుక లుగా మా రిపోతున్నాయని, దీనికి పూర్తి బాధ్యత మీరే తీసుకోవాలని తెలియజేయగా, సురేందర్, రైతు మాటలను పట్టించు కో కుండా వ్యవహరిస్తున్నాడని, బాధిత రైతు తెలిపాడు. సం బంధిత వ్యవసాయ శాఖ అధి కారిని చరవాణిలో సంప్రదించ గా అధికారి ఫోను ఎత్తడం లేద ని రైతు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారు లు వెంటనే స్పందించి నకిలీ వి త్తనాలను విక్రయించిన ఫర్టి లై జర్ యజమానిపై దానికి సహ కరించిన అధికారిపై చర్యలు తీసుకొని విత్తనాల విక్రయ కేంద్రాన్ని సీజ్ చేసి, బాధిత రైతుకు పూర్తి పంట నష్ట పరిహారాన్ని ఇప్పించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## భోధనాభ్యసనలో టిఎల్ఎం కీలకం

**అర్థవంతమైన బోధనకు ఉపకరణం**

**ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి.**






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి ).

బోధనా అభ్యసనలో పి ఎల్ ఎం అత్యంత కీలకమని ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి అన్నారు జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్స్ లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాను ఆయన సందర్శించారు ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం ను పరిశీలించి పలు ప్రశ్నలను అడిగి సంబంధిత విషయాలను తెలుసుకున్నారు తరగతి గదిలో అర్థవంతమైన బోధనకు ఈ బోధనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు బోధనలో అత్యంత ఆసక్తికర ఉపాధ్యాయులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి టిఎల్ఎం ను తయారు చేయడం అభినందనీయమన్నారు .జిల్లాలోని 19 మండలాలకు సంబంధించి 190 ఉత్తమ టిఎల్ఎం లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు .కృత్యాధార బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. మేళలో టిఎల్ఎం ను ప్రదర్శించిన ఉపాధ్యాయులను అభినందించారు. పరస్పర సహకారంతో నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేద్దామని వివరించారు.రాష్టస్థాయికి ఎంపికైన ఉత్తమ టిఎల్ఎం లను ప్రకటించారు.రమేశ్ బాబు ( కడ్తాల్) మెభీన్ అహ్మద్ ( ఒవైసీ నగర్) ,శ్వేత ( పీచర) ,ప్రవళిక ( నిగ్వా) ఎల్లన్న ( వానల్ పాడ్ ) ,వెంకట రాజం ( పెర్కపల్లి) కావ్య ( లింగాపూర్) లను రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

## బోథ్ అభివృద్ధి నిధులు విడుదల చేయండి

బోథ్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)


JUPALLY KRISHNA RAO
Minister for Prohibition & Excise, Tourism, Culture and Archaeology

Room No. 13 to 16, 4th Floor, Dr. B.R. Ambedkar, Telangana State Secretariat, Hyderabad-500 004
Ph: 040-2345 0368
Mobile: 98480 14089, 94406 17267
E-Mail : peshi-min-petca@telangana.gov.in

Lr. No.2701 /RB/Min(P&E,T,C&A)/2025, dated 19.09.2025

Dear Damodar Raja Narasimha garu,

I am to bring to your kind notice regarding the representation of President, Boath Grama Samkshema Sangam, Boath with regard to problems facing by them with regard to shortage of doctors, medical facilities and medical supplies at Community Health Centre, Boath and also developmental works like completion of 100 beded Community Health Centre, establishment of Fire Station, Degree College and central lightening of roads and hence requested for sanction and release of funds for above developmental works in Boath.

In view of the above, while enclosing the representation, I request you to kindly expedite the matter and issue necessary orders for release of funds for completion of 100 beded Community Health Centre, Boath, filling up of posts of doctors and for developmental activities in Boath positively at the earliest.

(JUPALLY KRISHNA RAO)
Incharge Minister, Erstwhile Adilabad District

To
Sri. Damodar Raja Narasimha garu,
Hon'ble Minister for Health, Medical & Family Welfare, Science and Technology,
Govt. of Telangana,
Hyderabad.

ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు బోథ్ ప్రాంతంలో ఆరోగ్య, విద్యా రంగాలతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహకు లేఖ రాశారు. ఇటీవల బోథ్ గ్రామ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లకొండ పోతన్న, సభ్యులు వినతిపత్రం సమర్పించడంతో, ఈ సమస్యలను తన లేఖలో ప్రస్తావించినట్లు జూపల్లి తెలిపారు. బోథ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యుల కొరత, మందుల కొరత, ఇతర వైద్య సదుపాయాల లేమి తీవ్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా, అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల స్థాపన, రహదారుల సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర రాజ నరసింహను కోరారు.

# కేలోన్ ఇండియా పథకంద్వారా సిర్పూర్‌లో క్రీడలు అభివృద్ధి






**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ముగిసిన పాల్వాయి పురుషో త్తం రావు మెమోరియల్ కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించి విజేతలకు బహుమతులు అం దజేసిన ఆదిలాబాద్ పార్లమెం టు సభ్యులు గోడం నగేష్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

కేలోన్ పథకం ద్వారా సిర్పూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో క్రీ డాభివృద్ధికి కృషి చేస్తానని ఆ దిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు గ్రౌండ్ లో గత నాలుగు రోజులుగా జరు గుతున్న ప్రజా బంధు శ్రీ పా ల్వాయి పురుషోత్తం రావు మె మోరియల్ కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ (కాగజ్ నగర్ సె వెన్ స్టార్స్ వర్సెస్ సిర్పూర్ బ జరంగ్దళ్ ) మధ్య జరిగిన ఫైన ల్ మ్యాచ్ విజేతలైన కాగజ్ నగర్ సెవెన్ స్టార్స్ కు మొదటి బహుమతి (రూ.50,000) సిర్పూర్ బజరంగ్దళ్ రెండవ బ హుమతి (రూ.25,000) బె జ్జూరు మండలం అర్కగూడ టీం కు మూడవ బహుమతి (రూ.15.000) తో పాటు మె మోంటో లు అందించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ మాట్లా డుతూ కేలోన్ ఇండియా పథ కం ద్వారా సిర్పూర్ నియోజక వర్గం లో క్రీడాభివృద్ధికి కృషి చే స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌ న్సిల్ మెంబర్ తాటిపెల్లి గంగా ధర్ రావు, మిట్కర్ రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

## మంచిర్యాల హమాలివాడ రైల్వే అండర్ బ్రిడ్జి
# రహదారికి మరమ్మాట్టు పనులు షురూ...!!!





**గుంతలను పూడ్చుతున్న మున్సిపల్ సిబ్బంది పూర్తీ రోడ్డు రెండు వైపుల శాశ్వత పరిష్కార రోడ్డులను వేయాలని కోరుతున్న ప్రజలు, వాహనదారులు**

మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

ఎట్టకేలకు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న మంచిర్యాల హమాలివాడ రైల్వే అండర్ బ్రిడ్జి రహదారికి గుంతలను పూడ్చే కార్యక్రమాలకు మంచిర్యాల నగరపాలక సంస్థ సంబంధిత అధికారులు చేపట్టారు. గత రెండు మూడు రోజులుగా యుద్ధ ప్రాతి పదికన సిమెంట్ ,కంకర తో పనులను చేస్తున్నారు . అయితే ఒక రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఏర్పడిన గుంతలను మాత్రమె కాదని,మార్కెట్ రోడ్డు కు అంటుకుని ప్రారంభము అయిన్ రోడ్డు నుంచి అండర్ బ్రిడ్జి కింద మీదుగా అవతలి వైపు హమాలివాడా వెళ్ళే రోడ్డు అంచు వరకు ఉన్న రహదారిపై ఏర్పడిణ పెద్ద పెద్ద గుంటలను కూడా టెంపర్ వారిగా కాకుండా శాశ్వత పరిష్కారం కిందా వాటిని పూడ్చాలని ప్రజలు, ప్రయాణీకు లు కోరుతున్నారు .మంచిర్యాల హమాలివాడ రైల్వే అండర్ బ్రిడ్జి రహదారి పై వర్షం పడిన ప్రతి సారి నీటితో నిండిన ఈ గుంతల దారి లో వాహనదారులకు చుక్కలు చూపించి వాహన దారులను, ప్రజలను హడలి పోతున్నట్లు చేస్తున్నది ఈ రహదారి .మంచిర్యాల పట్టణం లో ప్రతి రోజు వందలాది వాహనాల ద్వారా మంచిర్యాల హమాలి వాడ రైల్వే అండర్ బ్రిడ్జి దారి వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు.ఈ హమాలి వాడ రైల్వే అండర్ బ్రిడ్జి వాహనదారులకు పాదచారులకు ఉపయోగకరంగా ఉన్నా వర్షాకాలం భారీ వానల కారణంగా అండర్ బ్రిడ్జి లోపల, రాకపోకలు సాగించే ఇరువైపుల పెద్ద పెద్ద గుంతల మీద పడుతూ, లేస్తూ ప్రయాణం సాగిస్తున్నారు. ప్రయాణం మాత్రం నరకంగా మారిందని చెప్పవచ్చు. ప్రతి ఏడాది వర్షాల కారణంగా అండర్ బ్రిడ్జి లోపల నీరు నిలవడం గుంతలు పడడం వాటిని ఎవరు పట్టించుకోక పోవడం సర్వసాధారణం అయిపోయింది. అలాగే బ్రిడ్జి లోపల నుంచి హమాలి వాడ వైపు కు వెళ్లే దారి రోడ్ లో కూడా పెద్ద పెద్ద గుంతలు,వర్షపు నీరు నిలిచి రాకపోకలు సాగించాలంటే ముఖ్యంగా వాహనదారులు నానా యాతన పడాల్సి వస్తుంది. మంచిర్యాల పట్టణంలోని ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి ముఖ్యంగా మార్కెట్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్,ఇతర ఎరియాలనుంచి హమాలివాడ, గోపాలవాడ,బి జోన్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ దాటి వెళ్లేవారు. దాంతో అప్పుడప్పుడు ప్రమాదాలకు కూడా జరిగేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి దగ్గర మార్గంగా మంచిర్యాల హమాలివాడ రైల్వే అండర్ బ్రిడ్జి ని నిర్మించారు . అప్పటి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావులు వంతెన నిర్మాణానికి పూజ చేశారు, పూర్తీ చేశారు. దీని కారణంగా రవాణ సౌకర్యం అనగా రాకపోకలతో పాటు , పట్టణంలో ట్రాఫిక్ సమస్య కూడా కొంతమేరకు పరిష్కారమైంది. ముకరం చౌరస్తా మరియు హమాలీ వాడ మధ్య 100 మీటర్ల పొడవైన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రతిపాదించి పూర్తిచేశారు. భారీ వాహనాల కు మాత్రం ఇందులోనుంచి రాకపోకలను నిషేదించారు . ఈ వంతెన కాజీపేట- బల్లర్ష రైలు మార్గంలో ఉన్నది.ఇది పూర్తి కావడం వల్ల రైల్వే ట్రాక్ నుంచి అటు నుంచి ఇటువైపు ఇటు నుంచి అటువైపు రాకపోకలు సాగించే వాహనదారులకు ఎంతో ఉపయోగపడుతుంది. అయితే వర్షాకాలం మాత్రం చిత్తడి చిత్తడవుతున్నది. రైల్వే అండర్ బ్రిడ్జి లోపల నీరు నిలిచి గుంతల పడి వాటిలో నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్ల ద్వారా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అ గుంతల్లో నీరు ఉండడం వల్ల ఎంతవరకు గుంత చెడిపోయిన లోటు తెలియక వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జారిపడుతు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదిక మీద సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎన్నో వినతులు వెళ్ళాయి . అలాగే అండర్ బ్రిడ్జి నుంచి హమాలివాడకు వెళ్లే ఈ అండర్ బ్రిడ్జి కి ఆనుకుని ఉన్న బయటి దారి మూల మలుపు రోడ్డు కూడా వర్షాలతో పెద్ద పెద్ద గుంటలు పడి రాకపోకలకు తీవ్ర అవరోధంగా మారాయి. ఇక్కడ కూడా వాహనదారులు ఈ గుంటలో నుంచి రాకపోకలు సాగించేటప్పుడు నీరు నిలిచి ఉన్న కారణంగా గుంట లోతు తెలియక జారి పడుతూ దెబ్బలు తగ్గించుకుంటు ప్రమాదాలకు గురి అవుతున్నారు .వెంటనే ఈ రెండు సమస్యలను, రైల్వే శాఖ అధికారులు కానీ, ఇతర సంబంధించిన అధికారు లు కానీ, ప్రజా ప్రతినిధులు గాని త్వరగా పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ భారీ వర్షాల రాక తగ్గిపోవడం తో సంబధిత అధికారులు గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు .హనాదారులు తమ వాహన మీద సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు . ఇప్పటికైనా పట్టణం మార్కెట్ రోడ్డు నుంచి అండర్ బ్రిడ్జి కిందుగా అవతలి హమాలి వాడ రోడ్డు దాకా రోడ్డు రెండు వైపులా (ఇన్, అవుట్ ) దారులపై తారు, కంకరతో కూడిన పెర్మేనేంట్ రోడ్డు నిర్మించా లని అందరు కోరారు .ఏది ఏమైనా తమ ఇబ్బందులను బాధ్యతగా గుర్తించి సంబదిత అధికారులు సమస్య కు పరిష్కా

# ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు

మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి నుంఛి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి కి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా ఉన్న సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్ల ను పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వడానికి, అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50 వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మ క సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష , అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ%-%డి నుంఛి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి కి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష , అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించి నట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుంఛి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఈ అంశంపై చర్చించి నివేదిక ను సమర్పించారు నివేదికను పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి



2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్ లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి గా పదోన్నతి కల్పించనున్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి వర్ధంతి కి హాజరైన బో రంచు



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)

రాష్ట్ర నీటిపారుదల, పౌర సర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి తండ్రి నలమాదపు రుషోత్తం రెడ్డి సంవత్సరకము వర్ధంతి కార్యక్రమానికి తెలంగా ణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జైనథ్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం



అదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం నాడు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జైనథ్ మండల కేంద్రంలో బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో లో చెత్తను తొలగించి,పరిసరాలు శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో జైనథ్ మండల బీజేపీ అధ్యక్షులు లోక కరుణాకర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కట్కమ్ రాందాస్, గొడుగుల సత్యనారాయణ, అశోక్, వెంకట్ రెడ్డి,దంతెల రవీందర్, రామన్న,ఉషన్న, సూర్య రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మదన్ లాల్ ధింగ్రా జయంతి



మందమర్రి , సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):

మందమర్రి దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు మదన్ లాల్ ధింగ్రా 142వ జయంతి వేడుకలను గురువారం స్థానిక సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు జె. పురుషోత్తం, మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్ లో ఉన్నత కుటుంబాల్లో మదన్ లాల్ జన్మించారని అన్నారు. ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్ళి బ్రిటన్ లో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకుంటున్న సమయంలో వినాయక్ దామోదర్ సావర్కర్ నాయకత్వంలో స్వతంత్ర భారతదేశం కోసం రహస్య కార్యకలాపాలు నిర్వహించారు అని అన్నారు. ఈ క్రమంలో బ్రిటిష్ అధికారి సర్ కర్జన్ విల్లీని హత్య చేయడం జరిగిందని అందుకు మదన్ లాల్ ధింగ్రాను బ్రిటన్ లో ఉరి తీసినట్లు తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు నివాళులు అర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. శ్రీనివాస్, పి. తిరుపతి రెడ్డి, సుధాకర్, వెంకటేష్, కుంబుల్ తదితరులు పాల్గొన్నారు..

## పాత్రికేయులపై నిషేధాన్ని ఖండించిన కొమురం భీం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్



కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోకి విలేకరులు రావద్దని విధించిన నిషేధంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి.డబ్ల్యూ,జె,ఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంభమైన జర్నలిస్టులపై ఇలాంటి ఆంక్షలు విధించడం అన్యాయమని, వీలేకరులకు ఏ సమస్య వచ్చినా యూనియన్లకు అతీతంగా సంఘటితంగా పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న, కార్యదర్శి వంగరి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఫయాజ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్, జాయింట్ సెక్రటరీ తాజ్, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల కన్నీటి గాథ

# కార్మికుల కష్టాలు తీరేదెప్పుడు?




**బెల్లంపల్లి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి )**

తెలంగాణ బొగ్గు గని ప్రాంతం గుండెల్లో ఒక నిశ్శబ్ద పోరాటం జరుగుతోంది. దశాబ్దాలుగా ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని కాంట్రాక్ట్ కార్మికులు అభద్రత, దోపిడీ, అసంపూర్ణ వాగ్దానాల మధ్య జీవనం సాగిస్తున్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా కష్టపడుతున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు అగాధంలో పడి ఉన్నాయి.
ఏళ్ల తరబడి, ఈ కార్మికులు సింగరేణి విజయానికి అజ్ఞాత వీరులుగా ఉన్నారు. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, బొగ్గు రవాణా, యంత్రాల నిర్వహణ వంటి శాశ్వత ఉద్యోగులు చేసే కష్టతరమైన పనులనే వీరు కూడా చేస్తున్నారు. కానీ, వారి వేతనాలు, ప్రయోజనాలు మాత్రం పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఒక శాశ్వత ఉద్యోగికి సురక్షితమైన జీతం, ప్రావిడెంట్ ఫండ్, వైద్య ప్రయోజనాలు, పెన్షన్ లభిస్తుండగా, ఒక కాంట్రాక్ట్ కార్మికుడి జీవితం అగమ్యగోచరంగా ఉంది. వారికి కనీస వేతనం కంటే తక్కువగా చెల్లిస్తున్నారు, ప్రావిడెంట్ ఫండ్, ఆరోగ్య బీమా వంటి కనీస ప్రయోజనాలు కూడా నిరాకరిస్తున్నారు. మేము అదే ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నాము, కానీ మమ్మల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారు అని ఉద్యోగం కోల్పోతామనే భయంతో పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక కాంట్రాక్ట్ కార్మికుడు అన్నారు. మాకు చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు, అది మా రోజువారీ అవసరాలకు కూడా సరిపోదు. పనిలో గాయపడితే, వైద్య ఖర్చులను మనమే భరించుకోవాలి. మాకు సహాయం చేయడానికి ఎవరూ లేరు ఉద్యోగ భద్రత మరో ప్రధాన ఆందోళన. ఈ కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన నియమిస్తారు, . వారి జీవనోపాధిని కోల్పోతామనే ఈ నిరంతర భయం వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మేము నిరంతర ఆందోళనలో జీవిస్తున్నాము అని మరొక కార్మికుడు అన్నారు. రేపు మాకు ఉద్యోగం ఉంటుందో లేదో మాకు తెలియదు. వర్తమానం గురించి కూడా తెలియకుండా భవిష్యత్తు కోసం ఎలా ప్రణాళికలు వేసుకోగలం నిర్వహణ, ప్రభుత్వంకు పలుమార్లు నిరసనలు, విజ్ఞప్తులు చేసినా, ఈ కార్మికుల కష్టాలు అలాగే ఉన్నాయి. యూనియన్ నాయకులు, కార్మికులజీతాలుపెంచాలని డిమాండ్ చేస్తున్నారు, వారి దీర్ఘకాల సేవ, కంపెనీకి వారు అందించిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించాలని వాదిస్తున్నారు. "ఈ కార్మికులు లేకుండా కంపెనీ పనిచేయలేదు" అని ఒక స్థానిక యూనియన్ నాయకుడు చంద్ పాషా అన్నారు. వారు సింగరేణికి వెన్నెముక. వారి హక్కులను గుర్తించి, వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పోరాటం దేశంలో కార్మిక దోపిడీ అనే విస్తృత సమస్యను గుర్తుచేస్తుంది. కఠినమైన కార్మిక చట్టాలు, పారిశ్రామిక సంబంధాలపై మరింత మానవతా దృక్పథం యొక్క ఆవశ్యకతను ఇది నొక్కి చెబుతుంది. సింగరేణి బొగ్గు గనులపై సూర్యుడు అస్తమిస్తుండగా, ఈ కార్మికుల ఆర్తనాదాలు గాలిలో ప్రతిధ్వనిస్తున్నాయి, న్యాయం, మెరుగైన భవిష్యత్తు కోసం వారి జీవితాలు వెలుగు నింపాలి

# అయ్యో దేవుడా ఎందుకీ మాకు ఈ త్రాగునీటి కష్టాలు తీరునా ఈ జన్మకు

- కలెక్టర్ సందర్శించిన తీరని నీటి సమస్య
- ఇంట్లో నుంచి వాటర్ బాటిల్లా తెచ్చుకున్న నీరే వారికి దిక్కు:ప్రధాన ఉపాధ్యాయురాలు
- ఆగస్టు 18న సందర్శనకు వచ్చిన కలెక్టర్ కు నీటి సమస్య చెప్పాను:ఎచ్ఎం రజిత
- సందర్శనలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి:కలెక్టర్
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

ఆగస్టు 18న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సందర్శించడం జరిగిందని ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎచ్ఎం రజిత అన్నారు. ఆయన సందర్శనకు సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మంచి నీటి సమస్యతో గత సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విన్నవించనన్నారు. అయిన ఇప్పటి వరకు ఆ యొక్క నీటి సమస్యతో పిల్లలు తప్పనీతిప్పలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జేఈ ఆదిత్య వచ్చి మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా అయ్యేలా చూస్తానని చెప్పిన ఫలితం లేదన్నారు. పాఠశాలలో మొత్తం పిల్లలు 102 మంది ఉన్నారని,వారు త్రాగు నీటితో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. కలెక్టర్ సందర్శనలో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ నీటిని వాడండి అన్నారని తెలిపారు. అదే వాటర్ ని కనీసం ఫిల్టర్ట వాటర్ చేసి ఇయ్యాలని ఆమె పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు కోరారు.ఉపాధ్యాయులు నాలుగు 102 మందికి ఈ పాఠశాలలో బోధిస్తున్నారు.అధికారులు స్పందించి తక్షణమే మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.పాఠశాలలో చేతి పంపు బోరింగ్ వేయించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నీరు పడటం లేదని మధ్యలోనే ఆగివున్న చేతిపంపు బోరు**

పాఠశాలలో చేతిపంపు బోరింగ్ ను అధికారులు వేయించి అక్కడ నీరు పడక పోవడంతో అది అక్కడికే మధ్యలో ఆపేశారు. దీంతో విద్యార్థులకు నీటి సమస్య మరింత తీవ్రమైంది. అధికారులు దయచేసి గమనించి కనీసం ఒక మంచినీటి బోరింగ్ ని పూర్తి చేయాలని పిల్లలు కోరారు. రోజుల తరబడి ఇంటి నుంచి చిన్నచిన్న వాటర్ బాటిల్లో నీరు తెచ్చుకున్న సరిపోవడం లేదని పిల్లలు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎచ్ఎం రజిత సైతం అక్కడి పిల్లల బాధను చూసి రోజురోజుకు చలించి పోతున్నారు.ఆమె ఈ పాఠశాలకు వచ్చి సంవత్సరం అవుతున్న ఇక్కడ నీటి గండం చంపుకుని పిల్లలను తింటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సందర్శనలో అన్నారన్నారు. ఎల్లారం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆగస్టు 18న ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, భోజనం నాణ్యత, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైరహాజరు కాకుండా ప్రత్యేక దృష్టి సారించి వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఇదే సందర్శనలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రజిత జిల్లా కలెక్టర్ కు అక్కడ పిల్లలు ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదువుకోవడం జరుగుతుంది తెలిపారు. అయితే పిల్లలకు పాఠశాలలో కనీసం మంచి నీటి సౌకర్యం లేదని కలెక్టర్ తో మోర పెట్టుకున్నట్లు ఆమె గురువారం ప్రజాజ్యోతితో బాధను వెళ్లగక్కారు. కలెక్టర్ సమస్యను తీరుస్తానని చెప్పిన తీరని మంచినీటి సమస్య అని ఆరోపించారు.ఇకనైనా పిల్లలకు మంచినీటి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని తెలిపారు. లేదంటే పిల్లలకు మంచినీటి సరఫరా లేక స్కూల్ కి రావడానికి పిల్లలు ఇష్టపడటం లేదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు బడిలో మంచినీటి సదుపాయం లేదని పరిష్కరించాలని గ్రామస్థులు అంటున్నారు.

**సెప్టెంబర్ 11 న ప్రజాజ్యోతితో విద్యార్థులు**

విద్యార్థులను వెంటాడుతున్న నీటి గండమని ఆ విద్యార్థులు ప్రజాజ్యోతితో చెప్పిన మాటలు కన్నీళ్లు తెప్పిస్తాయి. ఆ చిన్నారుల ఆవేదన వింటుంటే గుండె తరుక్కు పోతుంది. మాకు నీటి కష్టాలు ఉన్నాయి.ఇంటి నుంచి వాటర్ త్రాగు నీరుని తెచ్చుకుని చదువు తున్నామన్నారు. పాఠశాలలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, పాఠశాలలో చేతిపంపు బోరింగ్ లేదని ఆ చిన్నారి హృదయాలు అల్లాడి పోయారు. తమలోని బాధను తీర్చాలని తమ గోడును వెల్లడించారు. చదువుకోవాల్సిన వయసులో వారు సమస్యలు చెప్పుకునేందుకు ముందుకు రావడం అనేది అత్యంత సిగ్గు చేటు అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు నిర్లక్ష్యమే దీనికి కారమని గమనార్హం. నేటి బాలలే రేపటి పౌరులుఅనే అధికారులు నేటి పిల్లలను వారు గుర్తించడం లేదనేది స్పష్టంగా తెలుస్తుంది. భావి తరాల కోసం కనీసం నీటి సమస్య పరిష్కారం తీర్చాని అధికారులు, రాజకీయ నాయకులు ఎందుకని గ్రామస్తులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొమురంభీం జిల్లాలో చలనం లేని అధికారిక యంత్రాంగం ఓట్ల కోసం వట్టి మాటలతో కుర్చీక్కి నిరుపయోగంగా కూర్చుంటున్నారు.జిల్లా కు కూత వేటు ధూరంలో ఉన్న ఎల్లారం గ్రామ పాఠశాల నీటి సమస్యని తీర్చని అధికారులు ఉండేందుకు లెకెందుకుందు అని ప్రజల తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చదువుకునే పిల్లలలు కష్టాలను చూసి కూడా చూడనట్టు ఉండటం దౌర్భాగ్య స్థితిలో కొమురం భీం జిల్లా చెప్పడానికి బాధేస్తుంది. ఆ పిల్లల మాటల్లో.. ఇప్పుడున్న అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఒకప్పటి పై స్థాయిలో ఉన్నవారు అందరూ మాలాగే సమస్యలు ఎదుర్కొన్నారా అని ఆ పిల్లలు అడుగుతున్నారు. వారు కూడా మాలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు పోయిన వారే కదా మాపై ఈ కక్ష నిర్లక్ష్యం ఎందుకు త్రాగునీటి సమస్యతో చావాలని చూస్తున్నారా ఒకవేళ అన్నం తిన్న అప్పుడు నోట్లో కారం మంట ఉన్నప్పుడు బోజనాలు చేసే తప్పుడు ప్రధానంగా త్రాగు నీరు అదే లేకపోతే ఇదే అంటారు కదా. డిజిటల్ యువతరంలో కూడా మారని చిన్నారుల త్రాగునీరు సమస్య తీరని వారి బాధ ఇంకెన్నాళ్లు అంటూ వారి మాటలు కలచి వేస్తున్నాయి.మరో సంచికలో మరిన్ని వివరాలు పిల్లల కష్టాలు మీ ప్రజాజ్యోతిలో.

## నేడు పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే....

**మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )**



రామగుండం బాల్లార్శాల మధ్య నేడు పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం– మందమర్రి మధ్య 24 కిలో మీటర్ల ట్రిపుల్ లైన్ రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ పనులు నేడు జరుగుతుండడంతో నేడు పలు రైల్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు వివరించారు. భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ సికింద్రాబాద్ –కాజీపేట వరకు, సింగరేణి ఎక్స్ ప్రెస్ భద్రాచలం రోడ్డు నుంచి వరంగల్ వరకు నడుస్తాయని తెలిపారు. అదేవిధంగా రామగిరి ఎక్స్ ప్రెస్ , కాజీపేట – బల్లార్షా ఎక్స్ ప్రెస్ రైళ్ళను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. కావున ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని సహకరించాలని కోరారు.

## బొగ్గు గని కార్మికులకు, మాజీ విశ్రాంత కార్మికులకు 44 అపోలో ఆసుపత్రులలో చికిత్స సౌకర్యాలు లభిస్తాయి

**కోల్ ఇండియా లిమిటెడ్ , అపోలో హాస్పిటల్స్ ల మధ్య ఒప్పందం**



**మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )**

కోల్ ఇండియా లిమిటెడ్ అలాగే అపోలో హాస్పిటల్స్ మధ్య గురువారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందం కింద బొగ్గు కార్మికులు , పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ నుంఛి ప్రయోజనం పొందుతారు.ఈ ఎంఓయూ సంతకాల కార్యక్రమంలో సిఐఎల్ డైరెక్టర్ (మానవ వనరులు) డాక్టర్ వినయ్ రంజన్, అపోలో హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పి.సి. రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సునీత రెడ్డి పాల్గొన్నారు. ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే చికిత్స సిజిహెచ్ఎస్ రేట్ల కంటే టారిఫ్ ఆధారిత బిల్లింగ్ ఆధారంగా ఉంటుంది. దీని అర్థం ఎవరూ తిరగాల్సిన అవసరం లేదు. 44 అపోలో ఆసుపత్రులలో చికిత్స అందుబాటులో ఉంటుంది.ఉద్యోగులు పదవీ విరమణ పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య సంరక్షణ ,అరి శ్రేయస్సును బలోపేతం చేయడానికి అపోలో హాస్పిటల్స్తో చారిత్రాత్మక సహకారాన్ని కుదుర్చుకోవడం గర్వంగా ఉందని కోల్ ఇండియా యాజమాన్యం అధికారులు తెలిపారు . ఈ భాగస్వామ్యం ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణ, నివారణ ఆరోగ్య సంరక్షణ సేవలు , వెల్నెస్ చొరవలను అందించడంలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. అపోలో హాస్పిటల్స్ యొక్క దూరదృష్టి నాయకత్వంలో, ఈ చొరవ కార్పొరేట్ ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందన్నారు .కాగా ఇదే విధంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా అన్ని అపోలో హాస్పిటల్స్ లలో సౌకర్యం కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కూడా ఒక ప్రకటనలో కోరారు .

## మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం.



జన్నారం మండల మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయం నుండి బస్ స్టాండ్ వరకు వెదురు తో తయారు చేసిన వస్తువులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్, తెలంగాణ తల్లి,ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్ స్టాండ్ ఆవరణలో ఉన్న మేదరి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని మేదరివాడలో ఉన్న మహేంద్ర సంఘ భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్.డి.ఓ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ వెదురు దినోత్సవాన్ని 2009 లో థాయిలాండ్ దేశంలో ఘనంగా నిర్వహించారని అన్నారు.వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్యవసరాలవలే వెదురు వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటివి తయారు చేసే వారిని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. మండల కేంద్రంలో వెదురు ఆధారిత పరిశ్రమలు,ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. మేదరుల జీవనాధారం వెదురేనని,దీనిపైనే ఆధారపడి ఉండకుండా, ఇతర పనుల వైపు దృష్టి సారిస్తే జీవితాలు మరింత బాగుపడడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల సంరక్షణ పగడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని అడవులను కాపాడే బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. మేదరులు వెదురుతో తయారుచేసిన బుట్టలు ,చాటలు ఇతర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న విషయం తనకు తెలుసునని, అలాంటి వారిని తాము ఎలాంటి ఇబ్బందులు పెట్టడం జరగదు కానీ సొసైటీలు ఏర్పాటు చేసుకుంటే వాటి ద్వారా వెదురును సరఫరా చేస్తామని దీంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. అనంతరం మహేంద్ర సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఆర్ నర్సింగరావు మాట్లాడుతూ మేదరి కులస్తులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ లు సుష్మారావు,శ్రీధరా చారి,కాంగ్రెస్, బీజేపీ పార్టీ ల మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్,మధుసూదన్ రావు,మేదరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిలువేరు నర్సయ్య,కోడిజుట్టు రాజన్న,పిల్లి మల్లయ్య,అశోక్,అంజన్న,రాములు,సుధీర్,శంకర్,కృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాంపూర్ ఏరియా ఏజి ఎం ( ఈ అండ్ ఎం ) గా రమణారావుకు సన్మానం

**మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ**



శ్రీరాంపూర్ ఏరియా ఏజి ఎం ( ఈ అండ్ ఎం ) గా రమణారావు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఈ అండ్ ఎం కు చెందిన శ్రీరాంపూర్ అధికారులు ఆయనను కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఓ.సి .అధికారులు ఎం.నాగరాజు ,విస్వేస్వస్ రావు ,జి.దామోద కేమార్ ,ఐ శ్రీనివాస్ ,ప్రసాద్ ,మధుసూదన్ రావు ,వెంకన్న, రవి ,తదితరులు పాల్గొన్నారు .

## జివో నెం 64ను రద్దు చేయాలని సమ్మె 3వ రోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**పెండింగ్ జీతాలు - సమాన పనికి సమాన జీతం చెల్లించాలి**

**దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి**




**మంచిర్యాల, 18, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):**

తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వర్కర్స్ డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కొడుప మధునమ్మ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హస్టల్స్ లోని డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ సిబ్బంది పర్మినెంట్ కోసం పోరాడుతున్నారని, పర్మినెంట్ చేయకపోగా ప్రస్తుతం వేతనాలకు తగ్గించారని, ఔట్సోర్సింగ్లోకి మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఫలితంగా వారు హక్కులను కోల్పోతున్నారన్నారు. ఆశ్రమపాఠశాలలు, హస్టల్స్ పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని, టైంస్కేల్ చేయాలని, జి.ఒ 64 అమలు నిలిపివేసి పాతపద్ధతిలో జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతేనాలను చెల్లించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.సమ్మె చేస్తుంటే బెదిరిస్తున్నారని, అధికారుల బెదిరింపులు ఆపాలని, వర్కర్ల న్యాయమైన సమస్యల పైన చేస్తున్న సమ్మెకు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పూర్తి సహకారాన్ని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిందం వెంకటేష్ సీఐటీయూ నాయకులు, లక్ష్మణ్, చందు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు,భీంరావు,రమేష్,లక్ష్మణ్, లక్ష్మి,భాగ్య, సత్తక్క,మొండయ్య, శకుంతల తదితరులు హాస్టల్ వర్కర్స్ పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) సిడిపిఓ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన పోషన్ బీ, పడాయిబీ

**ట్రైనింగ్ క్లాసులకు పాల్గొన్న నియోజకవర్గ అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించిన సూపర్వైజర్లు పద్మ,శంక రమ్మ ,కరుణ, హసీనా ముగింపు కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడే భాస్కర్**



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని జీశాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్లో సిర్పూర్(టి) ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన పోషన్ బీ,పడాయి బీ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మ శంకరమ్మ కరుణ హసీనా, లతో కలిసి అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించారు. ఈనెల 16వ తేదీన మొద లైన ఈ కార్యక్రమం ఈ రోజుతో ముగింపు కార్య క్రమంలో భాగంగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడే భాస్కర్ ముఖ్య%ఎ%అతిథి గా పాల్గొని ఏసిడిపిఓ హేమలత, శిశు సంక్షేమ శాఖ సాధికారత డిస్టిక్ కో ఆర్డినేటర్ శారద, జెండర్ ఇన్స్పెషలిస్ట్ డి.రాణి,సిడి పిఓ విజయలక్ష్మి,,సూప ర్వైజర్ పద్మ ,సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ కలీమ్ లతో కలిసి మాట్లాడుతూ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడే భాస్కర్ మాట్లాడుతూ! పోషన్ బీ,పడై బీ అంగ న్వాడి కార్యకర్తల శిక్షణలో భాగంగా దీని యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రసంగిం చారు. మహిళా మరియు శిశు అభివృద్ధి పోషణలో పాటు విద్య అందించాలనే మిషన్ సాక్ష్యం అంగన్వాడి మరియు పోషణ్ అన్నారు. బాల్య సంరక్షణ విద్య లో భాగంగా 6 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జాతీయ విద్యా విధానం అభివృద్ధి డొమైన్ లలో వారి నైపు ణ్యాలను పెంపొందించడం పై దృష్టి సారించాలని అదేవిధంగా శరీరక అభిజ్ఞ, సామాజిక భావోద్వేగా, నైతిక,సంస్కృతిక,కళాత్మ క,మరియు పోషణ్ బీ, పడాయిబీ ఇన్విటేషన్ మరియు ప్రారంభ భాష, అక్షరాస్యత, సంఖ్య శాస్త్ర అభివృద్ధి, జాతీయ విద్యా విధానం ముఖ్యంగా తల్లి దండ్రులు పిల్లలకు సమగ్ర మైన మరియు నాణ్యమైన ప్రారంభ ప్రేరణ మరియు పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం వారి అభి వృద్ధికి తగిన బోధన పద్ధ తులను ఉపయోగించడం మరియు ప్రాథమిక విద్య తో పాటు చిన్ననాటి ఆరో గ్యం పోషణ ఆహారం సేవ లో సంబంధాలను నొక్కి చెప్పడంపై దృష్టి పెరుగు తుందని అన్నారు. అంగ న్వాడి సేవలకు ప్రాథమిక ఉపాధ్యాయ బోధన మా ధ్యమంగా మాతృ భాషను అందించాలనే ఉద్దేశంతో వివిధ రకాలతో బోధనలు అభ్యాస సామాగ్రి, దృశ్య సహాయంతో ఆడియో, వీడియో విజువల్స్ మరి యు దేశ భవిష్యత్తు తరా ల పునాదులను బలోపే తం చేయడంలో ప్రతి బిడ్డ కు ప్రతిరోజు పి స్కూల్ బోధన అందించడం రెండు గంటలపాటు అంగన్వాడీ కేంద్రాలు అధిక నాణ్యత గల మౌలిక సదుపాయాల ఆట పరికరాలు భాష శిక్షణ పొందిన అంగన్వాడి కార్య కర్తలు ఉపాధ్యాయులతో కలిసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాల ని అన్నారు అదేవిధంగా ప్రతి గర్భవతి, బాలింతలు కిషోర్ బాలికలు,చిన్నారు లకు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతు లుగా తీర్చిదిద్దాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ట్రైనింగ్ ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు శిక్షణను నేర్చుకున్న మేలువకులు కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు పిల్లలకు సమాజ సేవలో భాగంగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అంగన్వాడి టీచర్లు,ఆయలు తదితరు లు పాల్గొన్నారు.

## డివిఎంసి మెంబర్గా నియమి తులైన ఆరెల్లి మల్లేష్‌ను సన్మానించిన తలమడుగు యు వకులు




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)**

తలమడుగు మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్, బ్లూ భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఆరెల్లి మల్లేష్ ను సన్మానించారు.ఇటీవల రాష్ట్ర మంత్రి, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్పీల సమక్షం లో జిల్లా విజిలెన్స్ మానిటరిం గ్ కమిటీ మెంబర్ గా నియమి తులైన ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ కి భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపిక గా ఇస్తూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి జిల్లా లో దళిత వర్గాల నుండి అ త్యంత ఉన్నత చదువులు చ దువుకొని న్యాయవాద వృత్తి లో రాణిస్తూ జిల్లాలో అందరిని సమన్వయ పరుస్తూ ఆదర్శం గా నిలుస్తూ అన్ని విషయాలపై సంపూర్ణమైన, సమర్థవంతమై న పట్టుగలిగిన ఆరెల్లి మల్లేష్ ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా డివి ఎంసి మెంబర్ గా నియ మించ డం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మా దిగ, సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు గొంటిముక్కుల ప్రేమేంద ర్ మాదిగ, జువ్వక నరసింహు లు, నిట్యాడి నగేష్ మాదిగ, అ ఖిలేష్, ఏల్పుల శివ, అరవిం ద్, ప్రసాద్ ఆశన్న యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ

**కౌటాల మండలంలో వికలాంగుల రాస్తారోకో ధర్నా తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన**

**విహెచ్పిఎస్,సిపిహెచ్పి ఎస్,ఎమ్మార్పీఎస్, నియోజక వర్గం కార్య దర్శి నక్క పెద్ద శంకర్ మాదిగ**





**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కౌటాల మం డలంలో పెన్షన్ పెంచి ఇవ్వాలని వికలాంగులు రాస్తారోకో చేసి ధర్నా నిర్వ హించారు.ఈ వికలాంగుల ధర్నా కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సిర్పూర్(టి) నియోజకవర్గం కార్యదర్శి నక్క పెద్ద శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని వికలాంగులు,పింఛన్ దారులతో కలిసి మాట్లా డుతూ! కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ దారుల కు ఇచ్చిన ఎన్నికల హామీ ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వికలాం గులకు 6000, చేయూత పింఛన్ దారులకు 4000,అదే విధంగా కండరాలు క్షీణిం చిన వారికి 15 వేల రూపా యలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. వికలాంగులు చేయూత వృద్ధులు,ఒంట రి మహిళలు,వితంతు వులు, గీత కార్మికులు బీడీ కార్మికులు,హెచ్ఐవి బాధి తులు,కిడ్నీ గ్రస్తులు,అంద వైకల్యం గల వారికి, చెవిటి మూగ మానసిక, మరుగు జ్జు, క్రుష్ట వ్యాధిగ్రస్తులు, చేనేత, ట్రాన్స్ జెండర్స్, కండరాల బాధతో మంచా నికి పరిమితమైన వారికి ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం పెన్షన్ దారులకు 4000 నుండి 6000 ఇవ్వాలని అదే విధంగా కండరాలు క్షీణించి మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయ లతోపాటు 25 డిమాండ్ల ను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు కానీ హామీ హామీ గాని మిగిలిపోయింది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమైం దని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చా లని డిమాండ్ చేశారు.లేని యెడల పింఛన్దారులతో కలిసి అందోళన కార్యక్ర మాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ నాయ కత్వంలో రాష్ట్ర ప్రభుత్వ%శీ% పై ఒత్తిడి చేసి మంజూర య్యే విధంగా కృషి చేస్తా మని పింఛన్దారులకు హామీ అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఇప్పటికైనా ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు తమకు పెన్షన్ రూపాయలు ఆరు వేలకు పెంచాలని అన్నా రు. పెరుగుతున్న ధరలతో ప్రస్తుతం చెల్లిస్తున్న పిం ఛన్లు సరిపోవడం లేద న్నారు దివ్యాంగులతో పాటుగా వృద్ధులు,వితం తువులు,బీడీ గీత, ఒంటరి మహిళలకు, నాలుగువేలు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దా ర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో వికలాంగు లకు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మైన్స్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సమక్ష సమావేశం

**పాల్గొన్న సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్**

**మంచిర్యాల ,18,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )**





సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ .గురువారం ఢిల్లీలోని మైన్స్ మంత్రిత్వశాఖలో మైన్స్ కార్యదర్శి పీయూష్ గోయల్ సమక్షంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ (మైన్స్) వివేక్ కుమార్ బజ్‌పాయ్, రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రియరంజన్ పడి ఐఆర్ఎటిఎస్, అలాగే నాల్కో ,వేదాంత, ఎంసిఎల్, ఎన్సిఎల్, జి.ఎం డిఎల్ ,సింగరేణి కాలరీస్ కంపెనీ లాంటి దేశంలోని ప్రముఖ మైనింగ్ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు .ఈ సమావేశం ప్రధానంగా అంగుల్–చెండిపారా కోల్‌ఫీల్డ్ ప్రాంతంలోని కోల్ బ్లాక్ హోల్డర్లందరితో కలిసి రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి దిశగా చర్చించడానికి ఏర్పాటు చేశారు . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బాలరామ–పుటుగాడియా–టెంటులోయ్–జర్పడ వరకు 54 కిలోమీటర్ల పొడవు ఉన్న కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్‌పై సమీక్ష జరిగింది. ఇన్నర్ , ఔటర్ రైలు కారిడార్లతో కూడిన ఈ ప్రాజెక్టు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడ్‌లో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కొత్త రైల్వే మార్గం పూర్తి అయితే నైని కోల్ బ్లాక్ నుంచి తవ్వబడిన బొగ్గు నేరుగా రైల్వే నెట్‌వర్క్ ద్వారా రవాణా చేయబడుతుందని, దీంతో బొగ్గు తరలింపు వేగవంతమవడంతో పాటు రహదారి రవాణాపై ఉన్న ఒత్తిడి తగ్గుతుందని, పర్యావరణానికి మేలు కలుగడ మే కాకుండా దేశవ్యాప్తంగా బొగ్గు సరఫరా మరింత సులభతరం అవుతుందని తెలిపారు .ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులంతా ఈ ప్రాజెక్టు త్వరితగతిన అమలు కావాలని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.సింగరేణి సంస్థ తరఫున పాల్గొన్న బి. వెంకన్న జాదవ్ ఈ ప్రాజెక్టు అమలు విషయంలో సింగరేణి ఎల్లప్పుడూ సక్రియంగా సహకరిస్తుందని, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి బొగ్గు రంగం మాత్రమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని వివరించారు. ఈ సమావేశం ద్వారా అంగుల్–చెండిపారా కోల్‌ఫీల్డ్ ప్రాంతం అభివృద్ధికి, అలాగే దేశవ్యాప్తంగా బొగ్గు రవాణా వ్యవస్థ బలోపేతానికి ఒక కొత్త దిశ ఏర్పడిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## అయ్యో బిడ్డా లారా చదువుకు పంపితే పనులు చెయిస్తున్నారా!

**ఏంది ఈ ఘటన చదువు కోవాలా పాసి బానిస పనులు చేయాలా**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**




ఆసిఫాబాద్ జిల్లా జనకపూర్ ప్రభుత్వ ఆశ్రమఉన్నత పాఠశాల (బాలురు)లో విద్యార్థులే పని మనుషులుగా దర్శనం ఇస్తుండటంలో గుండె తరుక్కు పోతుందని ప్రజలు మండి పడుతున్నారు. అతి చిన్న వయసులోనే విద్యార్థులు పుస్తకాలను పట్టుకుని చదవాల్సిన వారు. చెత్తాచెదారం ను పారేస్తూ మోస్తూ కనిపిస్తున్నారు.నేటి బాలలే రేపటి పౌరులని అంటే కొందరు మాత్రం దాని భ్రష్టు పట్టిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు,సిబ్బంది వార్డెన్స్ నిర్లక్ష్య వైఖరి ధోరణితో పిల్లలు చెత్తాచెదారంని పారేస్తున్నారు. పాఠశాలలను వారే శు భ్రపరచడం జరుగుతుందని చెప్పకనే కనిలిస్తుంది. ఇదేంటని అక్కడి వార్డెన్స్ ని అడిగితే ఆసుపత్రిలలో ఉన్నాము ..వారికి ఇస్తున్నాము వీరికి ఇస్తున్నాము అంటూ పొంతనలేని సమాధానాలు చెప్పడంతో మలుపులు మొదలవుతున్నాయి. వారితో వీరితో వీళ్ళు పిల్లలను పనులు చేయిస్తున్నారా అంటూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలను పనులు చేయిస్తున్నారనేది, స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పై,పర్యవేక్షణలో లేని వార్డెన్స్ పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఈవిధంగా పనులకు వాడుకోవడం ఏంటని కన్నీటి పర్యంతం అవుతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులను ఈవిధంగా పనులు చేయించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు.తాము చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి అమ్మానాన్న ల కళలను సహకారం చేయడానికి బడికి వస్తే కస్త బకెట్లు మొయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడే వారిని అస్సలు క్షమించారాదని తల్లిదండ్రులు కోరుతున్నారు. చదువుకుంటే పిల్లల భవిష్యత్తు బంగారం లా ఉంటుందని కళలు కంటున్న తల్లిదండ్రులకు ఇలాంటి ఘటనలతో ఆ కళలు ఆవిరి అవుతున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు.జిల్లాలో పిల్లలలను ఈవిధంగా పనులను ఉపాధ్యాయులు, సిబ్బంది వార్డెన్స్ వాడుకోవడం సమంజసం కాదని కొందరు కితాబు పలుకు తున్నారు. జిల్లాలో పిల్లల భవిష్యత్తు పై మరో సంచికలు మరిన్ని వివరాలతో మీ ప్రజాజ్యోతిలో.

## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

**హైదరాబాద్ :** దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది.ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని